ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 17 జూన్ , 2024 | పేజీలు : 04

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణింపు

జా పరిషత్ సెకండరీ బాలర పాఠశాల
వార్త మోయిన్‌లో

వరంగల్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సత్య శారద దేవి

ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : వరంగల్ జిల్లా కలెక్టర్‌గా సత్యశారద దేవి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఐఎఎస్ అధికారులు బదిలీలో భాగంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వరంగల్ జిల్లా కలెక్టర్‌గా శారదదేవిని నియమించారు. విధుల్లో చేరిన కలెక్టర్‌ను డిఇఓ వాసంతి, డిసిఓ సంజీవ రెడ్డి, జెడ్‌పిసిఇఓ రామిరెడ్డి, డిపిఆర్‌ఓ అయ్యుబ్ ఆలీ, బిసి సంక్షేమ అధికారి పుష్పలత ఆర్‌డిఓలు దత్తు, కృష్ణవేణి, ఎల్‌డిఎం రాజు, కలెక్టరేట్ ఏవోలు శ్రీకాంత్, అబీద్ ఆలీ, పలువురు తహసీల్దార్లు మర్యాదపూర్వకంగా కలిశారు.

నిబంధనల మేరకు బక్రీద్ పండుగ జరుపుకోవాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : ప్రభుత్వ నిబంధనల మేరకు బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో ఆదివారం కలెక్టరేట్ లో జిల్లా ఎస్పీ బాలస్వామి అడిషనల్ ఎస్పీ మహేందర్ తో కలసి రెవిన్యూ, పశు సంవర్ధక, మున్సిపల్, పంచాయతీ, ట్రాన్స్పోర్ట్, పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మెదక్ జిల్లా చాల ప్రశాంతవంతమైన ప్రాంతం అని, మాత సామరస్యానికి చిహ్నం అని, ప్రతి పండుగను కుల మతాల అతీతంగా జరుపుకుంటారనీ, అదే సంసృతిని కొనసాగించి ప్రజలందరు శాంతిభ్రతలను కాపాడటానికి సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ విజయ శేఖర్ రెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్, పోలీస్, అధికారులు, పాల్గొన్నారు.

సిపిఐ బలోపేతమే లక్ష్యం

రాజకీయ శిక్షణా తరగతులు
కమ్యూనిస్టు పార్టీ
CPI
వార్త మోయిన్‌లో

అదుపులోకి వచ్చిన ఉద్రిక్తత పరిస్థితులు

మెదక్ పట్టణంలో బంద్ ప్రశాతం
గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు
మెదక్‌లో పరిస్థితి పర్యవేక్షించిన మల్టీజోన్ ఐజీ రంగనాథ్

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : మెదక్ జిల్లా కేంద్రంలో శనివారం ఇరువర్గాల మధ్య ఘర్షణ,పరస్పర దాడుల నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్న సంగతి తెలిసింది. ఈ క్రమంలో బీజేపీ, బీజేవైఎం ఆదివారం మెదక్ పట్టణ బంద్ కు పిలుపునిచ్చాయి.మెదక్ పట్టణ బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ మేరకు వ్యాపార, వాణిజ్య సంస్థలు, పెట్రోల్ బంక్‌లు, హోటళ్లు, దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేశారు. ఆర్టీసీ బస్సులు యదావిధిగా నడిచాయి. బస్టాండ్‌లు, చౌరస్తాల వద్ద పోలీస్ పికెట్‌లు ఏర్పాటు చేయడంతోపాటు, పట్టణంలో పెట్రోలింగ్ నిర్వహించారు. మల్టీజోన్ ఐజీ రంగనాథ్ మెదక్ వచ్చి, ఎస్పీ బాలస్వామితో కలిసి పరిస్థితి సమీక్షించారు. శనివారం జరిగిన సంఘటనతో సంబంధం ఉన్న ఇరువర్గాలకు చెందిన పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. శాంతి సామరస్యంతో మెలగాలి మల్టీజోన్ ఐజీ రంగనాథ్ ఇరువర్గాల మధ్య గొడవల నేపథ్యంలో ఆదివారం మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన మల్టీజోన్ ఐజీ రంగనాథ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన అల్లర్లలో ఇరువర్గాలలో ఒక వైపు 23 మంది, మారో వైపు 22 మంది పై కేసు నమోదు చేసినట్లు రంగనాథ్ వెల్లడించారు.ఇరువర్గాల ఘర్షణలో అమాయకులు నష్టపోయారాని తెలిపారు. కొంతమంది స్వార్థం కోసం ఇదంతా జరిగిందని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక వర్గం మరో వర్గాన్ని రెచ్చగొట్టుకోవడం, గొడవలు పడటం, దుకాణాలు, ఆసుపత్రులపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇలాంటి సంఘటనల వల్ల అమాయకులు బలవుతారన్నారు. మెదక్ పట్టణంలో ఆదివారం సాయంత్రం జరిగే నల్ల పోచమ్మ బండ్ల ఊరేగింపు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఇరు వర్గాల నుంచి ఘర్షణకు కారకులైన వారిలో 45 మందిని గుర్తించామని,9 మంది హిందువుల పై కేసు నమోదు చేశామని, మూడు కేసులు రిజిస్టర్ చేసినట్లు తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల వారు శాంతి సామరస్యంతో మెలగాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే పోలీసుల దృష్టికి తీసుకు వచ్చి సామరస్యంగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేంలో ఎస్పీ బాలస్వామి, ఏఎస్పీ మహేందర్, మున్సిపల్ చైర్మెన్ చంద్ర పాల్, మాజీ చైర్మెన్ బట్టి జగపతి, కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్, బీజేపీ జిల్లా నాయకులు నందారెడ్డి, గడ్డం కాశీనాథ్, మైనార్టీ నాయకులు ఖాజా మొహినొద్దీన్, జావేద్ మౌలానా, భారత్ ఆరీఫ్, హాఫీజ్, అంజద్, అఫ్జల్, అహ్మద్ బేగ్, షాహెద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ ప్రజలకు అందుబాటులో మల్టీస్పెషాలిటీ హాస్పిటల్

ఎంఎల్‌సి డాక్టర్ యాదవ రెడ్డి

ప్రజాపక్షం/గజ్వేల్ : గజ్వేల్ పట్టణంలో ఆదివారం పల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను పల్స్ డాక్టర్ల ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డికి హాస్పిటల్ యాజమాన్యం పూల బొకేలతో, శాలువతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని సౌకర్యాలు ఉండే మంచి వైద్య నిపుణులు కలిగిన హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు మంచి వైద్యం అందించి మన్ననలు పొందాలని తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త మాట్లాడుతూ గజ్వేల్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జడ్పీటీసీ డాక్టర్ మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియోద్దీన్, కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎలిశాల లింగం, డాక్టర్ మహిపాల్, డాక్టర్ మల్లయ్య, డాక్టర్ తుషార్, డాక్టర్ మహేష్, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ నవీన్ రావు, డాక్టర్ అలీ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మోహన్ బాబు, శ్రావణ్, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

ఎస్ఐ శ్వేత

ప్రజాపక్షం/తరిగొప్పుల : మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బక్రీద్ పండుగ సందర్భంగా ఇరువర్గాల మత పెద్దలను గ్రామ యువకులతో పోలీస్‌స్టేషన్‌లో శాంతి సమావేశాన్ని ఎస్ఐ శ్వేత నిర్వహించారు. మండల వ్యాప్తంగా మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నందుకు అన్ని మతాల పెద్దలను, యువకులను ప్రజలను బక్రీద్ పండుగను పురస్కరించుకుని గోవులను, లేగదూడలను అక్రమ రవాణా చేయొద్దని తెలిపారు. పశువులను ఒక చోట నుంచి మరొక చోటుకు తరలించేటపుడు సంబంధిత వెటర్నరీ డాక్టర్ ధ్రువపత్రం తీసుకోవాలని, సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని అన్ని వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులతో సహకరించాలి, మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యక్తులపై, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కాళేశ్వరం గోదావరిలో యువకుడి గల్లంతు

ప్రజాపక్షం/కాళేశ్వరం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమ గోదావరి నదిలో వరంగల్ పట్టణానికి చెందిన గరికపాటి అఖీల్ (19) అనే యువకుడు ఆదివారం తన కుటుంబ సభ్యులతో కాళేశ్వరం దర్శనానికి వచ్చి గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరిస్తు ప్రమాదవశాత్తు లోతు ప్రవాహంలో పడి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న కాళేశ్వరం ఎస్ఐ భవాని సేన్ గోదావరి తీరానికి చేరుకొని బోటులో స్వయంగా గల్లంతైన ప్రాంతాన్ని పరిశీలించారు. గోదావరిలో గల్లంతైన యువకుని జాడ కోసం జాలర్లు గాలింపు చర్యలు చేపట్టారు.

అదుపుతప్పి ఆయిల్ ట్యాంకర్ బోల్తా

ప్రజాపక్షం/దామెర : మండలంలోని ఊరుగొండ గ్రామంలోని లక్ష్మీనర్సింహ పెట్రోలు పంప్ ఎదురుగా ఆదివారం ఉదయం వరంగల్ నుంచి మణుగూరు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్ అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొని పడిపోవడంతో ఆయిల్ రోడ్డు పాలవ్వగా డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ప్రమాద సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయిందని స్థానికులు తెలిపారు.

స్టేట్ ఆయిల్స్ సీడ్స్ ఫెడరేషన్ చైర్మన్‌ను కలిసిన కార్పొరేటర్

ప్రజాపక్షం/హసన్‌పర్తి: తెలంగాణ స్టేట్ ఆయిల్ సీడ్స్ చైర్మన్ జంగా రాఘవరెడ్డిని తన నివాసంలో గ్రేటర్ వరంగల్ పరిధి 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు (శ్రీను)యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.

దొంగ పట్టా పాస్ పుస్తకాలను రద్దు చేయాలి

నవాబ్ పేట దళితుల డిమాండ్

ప్రజాపక్షం/చిట్యాల : మండలంలోని నవాబ్ పేట గ్రామ శివారులో గల సర్వే నంబర్ 45 గల చెరువు శిఖం భూమి లోగత 100 సంవత్సరాల నుండి ఎస్సీ మాదిగ కుటుంబాలకు చెందినవారు కాస్త లో ఉన్నామని నవాబు పేట గ్రామానికి చెందిన దళితులు తెలిపారు. వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి మాకు తెలియకుండా మా భూమిని పట్టా పాస్బుక్ చేయించుకున్నదే కాకుండా అర్ధరాత్రి వేలల్లో ఆ భూమిలో నుండి జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో మట్టి తరలిస్తుండగా అట్టి భూమి మాది అని అందులో నుండి మట్టి తరలించొద్దని అనగా అది నా పట్టా అంటూ ఆయన అన్నరని, మాకు తెలియకుండా మా భూమిని పట్టా చేసుకున్న సాయి సుధా రత్నాకర్ రెడ్డి పేరును పహానిలో నమోదు చేసి పట్టా పాస్ పుస్తకం ఇవ్వడం అధికారులు, మాజీ సర్పంచ్ కలిసి ఎస్సీ మాదిగ కుటుంబలకు అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మాకు సరియైన న్యాయం చేయాలంటూ వారు అధికారులను కోరారు. ఎస్సీ కాలనీవాసులు చిలుముల రాజయ్య, చిలుముల శ్రీనివాస్, బొజ్జపల్లి భద్రయ్య, రవీందర్,రాజయ్య, గొజ్జపల్లి సాంబయ్య, శిలుముల స్వరూప, బొజ్జపల్లి చందు, పలువురు పాల్గొన్నారు.

సాహితివేత్త శ్రీరంగస్వామి సతీమణి శ్రీలక్ష్మి మృతి

ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ : ప్రముఖ సాహితివేత్త, శ్రీలేక సాహితీ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ శ్రీరంగస్వామి సతీమణి తిరువళ్లూరు శ్రీలక్ష్మి శనివారం మృతిచెందారు. హసన్‌పర్తి సమీపంలో నివాసం ఉంటున్న శ్రీలక్ష్మి గుండె పోటు రావడంతో మృతిచెందారు. కాగా ఆమె భర్త శ్రీరంగస్వామికి నేత్ర దానంపై అవగాహన ఉండటంతో సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్‌ను సంప్రదించగా ఎల్‌పీపీ టెక్నీషియన్ లక్ష్మణ్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఐ బ్యాంకుకు పంపించారు. శ్రీలక్ష్మి మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. నిరంతరం శ్రీరంగస్వామి సాహిత్య సేవలో ఎంతో చేదోడుగా ఉండేవారని, ఎందరో సాహితి మిత్రులకు ఆత్మీయులని పలువురు తెలిపారు. ఆమె మృతి పట్ల అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నిధి, పల్లేరు వీరస్వామి సంతాపం తెలిపారు. ఎందరో సాహితీ మిత్రులకు ఆప్యాయతతో ఆతిథ్యం అందించి, దూర ప్రాంతాల వారికి తమ ఇంటిలో వసతి కల్పించారని, శ్రీలక్ష్మి మృతి పట్ల అరసం వరంగల్ కార్యవర్గం తీవ్ర విచారం వ్యక్తం చేస్తుందన్నారు. శ్రీరంగస్వామికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నట్లు తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో అరసం నాయకులు బిక్షపతి, శంకర్,ఆనందచారి, నరేందర్‌రెడ్డి, డాక్టర్ సుజాత, సుమిత్ర, స్వరూప తదితరులు ఉన్నారు.

గుడిసెవాసుల పోరాటానికి ఐద్వా జిల్లా కమిటి సంపూర్ణ మద్దతు

ప్రజాపక్షం/బచ్చన్నపేట : మండలంలోని చిన్నరాంచర్ల గ్రామ శివారులో ఉన్న 174 సర్వే నెంబర్లో నిరుపేదలు వేసుకున్న గుడిసెల పోరాటానికి అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం సంపూర్ణ మద్దతు పలుకుతుందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేదల గుడిసె వాసుల పోరాటం ఆదివారం నాటికి రెండవరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి గుడిసెవాసుల సంఘం నాయకులు పర్వతం నరసింహులు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలు లక్షలాదిమందిగా ఉన్నారని వారికి ఇళ్ల స్థలాలు లేక ఇండ్ల అద్దె కిరాయిలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని సొంత ఇంటి స్థలం లేకనే ప్రభుత్వ స్థలాల్లో నిరుపేదలు గుడిసెలు వేసుకుంటున్నారని నిరుపేదలపై పోలీసులు కర్కషంగా వ్యవహరిస్తూ గుడివాడలో పోరాటంపై ఉక్కుపాదం మోపుతున్నారని వారు ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా 174 సర్వే నెంబర్లో గుడిసెలు వేసుకున్న గుడిసెవాసులందరికి ఇళ్ల పట్టాలు ఇచ్చే వరకు ఐద్వా సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి మోకు భవాని, సీపీఎం జిల్లా కమిటి సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, వెంకటవ్వ, బాలరాజు, శోభ, బుచ్చవ్వ, రాములు, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

జాబ్ మేళా లో 58 కంపెనీలు పాల్గొంటాయి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘు

ప్రజాపక్షం/ఏటూరు నాగారం : గ్రామీణ ప్రాంతాలలో ఉండే నిరుద్యోగ యువతీ యువకులు ఈ నేల 19న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ములుగు మండలం లోని ఇంచేర్ల గ్రామములోని ఎంఆర్ గార్డెన్ లో 58 కంపెనీలు విప్రో, ముథ్ డ్ గ్రూప్స్,అపోలో ఫార్మసీ, వరుణ్ మోటార్స్, నెక్సా మోటార్స్, ఆక్సస్ బ్యాంక్ వెట్రో సాఫ్టక్ సొల్యూషన్ మేడ్ ప్లస్, ఎగ్జిట్ ఐ సొల్యూషన్, సేవన్ టెక్ ఐటి సొల్యూషన్ శ్రీ చైతన్య విద్య సంస్థలు వంటి 58 కంపెనీలు మెగాజాబ్ మేళా లో పాల్గొంటాయి విద్యార్థతలు 7వ తరగతి నుండి డిగ్రీ తో పాటు వృత్తి విద్య కోర్సులు చేసిన వారికి, వారి విద్య అర్హతను బట్టి ఇంటర్వ్యూ నిర్వహించి వెంటనే ఉద్యోగాల్లో చేర్చుకోవడం జరుగుతుంది అని కావున ములుగు నియోజకవర్గం జిల్లా లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని యువతి యువకులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘు పిలుపునిచ్చారు.

ఎంపి విజయోత్సవ సభలో సదానందంకు సన్మానం

ప్రజాపక్షం/రఘునాథపల్లి : మల్కాజ్‌గిరి బీజేపి ఎంపీ ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లోని ఎస్వీ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన విజయోత్సవ సభలో పాల్గొన్న జనగామ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం ఈటెల రాజేందర్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే సమయంలో సదానందం జన్మదినం ఆదివారం అని తెలిసిన ఈటెల రాజేందర్ నిండు సభలో బీజేపి శ్రేణుల సమక్షంలో సదానందంతో కేక్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ మిత్ర బృందం వేముల రమేష్, యామంకి కమలాకర్, అక్కిరెడ్డి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఏటూర్ నాగారం నూతన సిఐగా అనుముల శ్రీనివాస్

ప్రజాపక్షం/ఏటూరు నాగారం : ఏటూరు నాగారం నూతన సీఐ గా సిసిఎస్ ములుగులో విధులు నిర్వహిస్తున్న అనుముల శ్రీనివాసు ను నియమిస్తూ శనివారం రాత్రి ఐజి ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిఐ మండల రాజును జోనల్ వన్ కు ములుగు అటాచ్ చేశారు. నూతన సిఐ శ్రీనివాస్ కు ఈ ప్రాంతం మీద పూర్తి పట్టు ఉండడంతో ఇక్కడ సిఐగా నియమించినట్లు తెలుస్తుంది. ఆయన గతంలో 2004లో పస్రా ఎస్సైగా విధులు నిర్వహించి ఆ తర్వాత ధర్మసాగర్ ఇతర ప్రాంతాల్లో విధులు నిర్వహించి, మేడారం జాతర సమయంలో పసర సీఐగా సామర్థవంతంగా విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారు అనంతరం బదిలీపై ములుగు సిసి ఎస్ .సిఐ గా వెళ్లారు. ములుగు జిల్లాలో 5 సిఐలు బదిలీ కావడంతో శ్రీనివాస్ కు ఏటూర్ నాగారం సిఐగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆయన విధుల్లో చేరనున్నారు.

అపెక్స్ బ్యాంకు చైర్మన్‌ను కలిసిన కార్పొరేటర్

ప్రజాపక్షం/సంగెం : తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ అపెక్స్(టీస్కాబ్) బ్యాంక్ చైర్మన్‌గా నూతన బాధ్యతలు స్వీకరించిన మార్నేని రవీందర్‌రావును 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్, మాజీ కార్పొరేటర్ బాస్కె శ్రీలేఖ కృష్ణ పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సన్మానించారు.

ఇంటి నిర్మాణం నిలిపివేసిన అధికారులు

ప్రజాపక్షం/బచ్చన్నపేట : పంచాయితిరాజ్ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు బచ్చన్నపేట ఎంపీడీవో రఘురామకృష్ణ, పంచాయితి కార్యదర్శి అనిల్‌రాజ్ ఇంటి నిర్మాణం నిలిపివేశారు. మండల కేంద్రంలో బచ్చన్నపేట ఉండి జనగామ వెళ్లే రహదారికి ఆనుకొని ఎండీ అజీమ్ నూతనంగా ఇంటి నిర్మాణం చేపట్టారు. అజీమ్ ఇంటి నిర్మాణ విషయంలో పంచాయితిరాజ జిల్లా అధికారులకు గుంటిపల్లి హరిప్రసాద్, గుంటుపల్లి యాకయ్య ఇట్టి స్థలం వారిది కోర్టు కేసులు ఉన్నది కాబట్టి ఇట్టి స్థలంలో ఇంటి నిర్మాణం ఆపివేయాలని ఫిర్యాదు చేశారని ఇట్టి ఫిర్యాదు మేరకు ఎంపీడీవో రఘురామకృష్ణ, పంచాయితి కార్యదర్శి అనిల్‌రాజ్ కలిసి ఎండీ అజీమ్ ఇంటి నిర్మాణం నిలిపివేయాలని తెలిపారు.

ఎంపీ కావ్యను మర్యాదపూర్వకంగా కలిసిన మహిళ నాయకురాలు

ప్రజాపక్షం/రఘునాథపల్లి: వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను కాంగ్రెస్ పార్టీ మండల మహిళ ప్రధాన కార్యదర్శి ఆరూరి గంగ ఆదివారం హనుమకొండలోని కనక దుర్గ కాలనీలోని గల కావ్య నివాసంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కడియం కావ్యకి మండల గూడెం గ్రామానికి ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని వినతిపత్రం అందించి కోరడం జరిగింది.

మత ఘర్షణలు ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే

అధికారపార్టీ కొమ్ముకాసేలా వ్యవహరిస్తున్న పోలీసులు

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : గోవుల తరలింపును అడ్డుకున్న బీజేపీ, అనుబంధ సంఘాల నేతలపై దాడులకు పాల్పడటాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తున్నామని,కత్తిపోట్లు పొడిచిన వారిని వెంటనే అరెస్టు చేయాలని బిజెపి నియోజకవర్గ ఇంచార్జి పంజా విజయ్ డిమాండ్ చేశారు. ఆదివారం బీజేపీ మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మెదక్ లో హిందు, ముస్లిం వర్గాల మధ్య జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విషయం తెలుసుకోవడానికి మెదక్ పట్టణానికి విచేస్తున్న బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ను హైదరాబాద్ లోనే అరెస్ట్ చేయడం రాష్ట్ర ప్రభుత్వ పిరికిపంద చర్య అని విమర్శించారు. మెదక్ ఎమ్మెల్యే మత ఘర్షణలు ప్రోత్సహిస్తున్నారని, హిందువులపై దాడులకు పాల్పడిన ముస్లిం మైనార్టీలు ఎమ్మెల్యే అనుచరులేనని ఆరోపించారు. గోవులను తరలిస్తున్నారనే సమాచారం తో బీజేపీ అనుబంధ సంఘాల నేతలు ప్రయత్నం చేశారు. తప్ప ఎలాంటి దాడులకు పాల్పడలేదన్నారు. బీజేపీ అనుబంధ సంఘాల నేతలను 50 మంది ముస్లిం సోదరులు దాడికి యత్నించారని ఆరోపించారు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇస్తే స్పందించలేదన్నారు. ఘటనను అదుపు చేయడంలో పోలీసులు వైఫల్యం చెందారని ఆరోపించారు. అధికార పార్టీకి కొమ్ము కాసేవిదంగా పోలీసులు వ్యవహరిస్తున్నారన్నారు. గోవులను కోయద్దు అని హైకోర్టు చెప్పిన అధికార పార్టీ కి చెందిన ముస్లింలకు సహకారం అందిస్తున్నారన్నారు. విషయం తెలుసుకుని బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ,పట్టణ అధ్యక్షులు ప్రసాద్ లు నిరసన తెలిపితే వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారని ఆరోపించారు. అరెస్ట్ చేసిన బీజేపీ నేతలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మల్కాజిగిరి రౌడీయిజాన్ని ఎమ్మెల్యే మెదక్ లో చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే రోహిత్ దాడులను ప్రోత్సహిస్తున్నారన్నారు. దాడుల్లో గాయపడ్డ బీజేపీ శ్రేణులను అక్కున చేర్చుకుంటాం. కేసులైన బీజేపీ శ్రేణులకు న్యాయపరంగా అండగా ఉంటామన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎంపీలు రఘునందన్ రావ్,ఈటెల రాజేందర్ లు పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడారని అన్నారు. ముస్లిం ల కంప్లీట్ ను మొదలు తీసుకొని హిందువులు ముందుగా ఇచ్చిన పిటిషన్ ను పోలీసులు పక్కకు పెట్టారని ఆరోపించారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా ఫల్యూర్ అయిందన్నారు. మెదక్‌లో బాధ్యులను అరెస్ట్ చేయకుంటే సీఎం ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కత్తి పోట్లు జరిగితే సుమోటోగా కేసు నమోదు చేయాలి. కానీ పోలీసులు వన్ సైడ్ వ్యవహరించారని ఆరోపించారు. కత్తి పోట్లు పొడిచిన వారిని ఇంతవరకు అరెస్ట్ చేయలేదన్నారు. రాత్రి వరకు అరెస్ట్ చేయకుంటే బంద్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చల్లా నరేందర్, విహెచ్పి సత్యనారాయణ, మల్కాజి సత్యనారాయణ, ముక్క సుధాకర్, ఉదయ్ కుమార్, జక్కుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులుగగా గుర్తించాలి

ఉద్యమకారులకు ప్రభుత్వం గర్తింపు కార్డులను అందజేయాలి

యాదర్ల గట్టయ్య

ప్రజాపక్షం/మహాదేవపూర్ : రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను వెంటనే తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని ఉద్యమకారుల జిల్లా అధ్యక్షుడు యాదర్ల గట్టయ్య డిమాండ్ చేసారు.ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు సట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు దామర్ల గట్టయ్య హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ దీక్షను అభినందిస్తూ తీర్మానం చేసారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఉద్యమ కారులను గుర్తించి వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. వెంటనే గుర్తింపు కార్డులు అందించాలని ఉద్యమకారులకు బడ్జెట్‌లో 10 వేల కోట్ల నిధితో ఉద్యమకారుల బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ఉద్యమ సమయంలో కేసులు పెట్టిన వారి కేసులు ఎత్తివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు అయ్యూబొద్దీన్, మండల ప్రధాన కార్యదర్శి దేవేందర్, జాగృతి మహేష్, చాగర్ల రవిందర్, నల్లబూగ ధర్మయ్య, జనగామ పోషం, ఎండి ఇర్షాద్ అహ్మద్, అక్రమొద్దీన్, జాడి గట్టయ్య, ఆన్కారి ప్రభాకర్, పిడుగు సమ్మయ్య, లింగాల కోటేష్, పోత రమేష్, బుద్ధ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

లారీ, బైకు ఢీ ఒకరు మృతి

ప్రజాపక్షం/కాళేశ్వరం : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం గ్రావిటీ కెనాల్ వద్ద ఆదివారం సాయంత్రం అతివేగంతో లారీ బైకును ఢీకొనడంతో బైక్ మీద ప్రయాణిస్తున్న బీరాసాగర్ గ్రామానికి చెందిన జైన మదునయ్య అనే వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ వేధింపులు సిగ్గుచేటు

ప్రజాపక్షం/గజ్వేల్ : తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దిన కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వ వేధింపులు సిగ్గుచేటని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై అవినీతి పేరిట కమిషన్లు వేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఎర్రటి ఎండల్లో వాగులు, వంపులు, చెక్ డ్యాముల్లో జలాలు పారించిన కేసీఆర్ ను రాష్ట్ర ప్రజలు మరిచిపోరని, రైతు ఆత్మహత్యలు లేని తెలంగాణగా తీర్చిదిద్దిన కేసిఆర్ అన్నదాతల పాలిట ఆరాధ్య దైవంగా నిలిచినట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా చిమ్మ చీకట్లో ఉన్న రాష్ట్రానికి వెలుగులు తెచ్చిన కెసిఆర్ చర్యలతో ఉచిత విద్యుత్, గృహ, చిన్న పెద్ద తరహా పరిశ్రమలకు నిరంతర కరెంట్ అందిస్తున్న ఘనత దక్కించుకున్నట్లు చెప్పారు. అంతేకాకుండా

పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వివిధ పథకాలు రూపొందించి అమలు చేయగా, అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ఏ ఒక్కటి అమలు చేయలేక పోయినట్లు ఆరోపించారు. విద్యుత్ కుంభకోణం, ఫోన్ టాపింగ్, కాలేశ్వరం అక్రమాల పేరిట గత ప్రభుత్వంపై కాంగ్రెస్ సర్కార్ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నట్లు విమర్శించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్పిటిసిలు డాక్టర్ మల్లేశం, బాలు యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, కౌన్సిలర్ శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, నేతలు రమేష్ గౌడ్, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గోవధపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలి

గోవధ 2017 చట్టం అమలుకు డిమాండ్

ప్రజాపక్షం/గజ్వేల్ : హిందువులు ఆరాధ్య దైవంగా భావించే గోవుల వదపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని, నిషేధ చట్టం అమలు చేయాలని వర్గల్ మండల బిజెపి అధ్యక్షులు బాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గోవధ, గోవుల రవాణ, గొడ్డు మాంసం విక్రయం, జంతు సంరక్షణపై కోర్టులు స్పష్టమైన వైఖరిని ప్రకటించినప్పటికీ ప్రభుత్వాలు వాటిని ఉల్లంఘిస్తున్నట్లు ఆరోపించారు. ముఖ్యంగా గోవదపై కొన్ని రాష్ట్రాలు కఠిన శిక్షలు వేస్తూ జైలు శిక్షలు విధిస్తుండగా, గుజరాత్, గోవా, పంజాబ్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్ ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో నిషేధ చట్టాలు అమలవుతున్నట్లు స్పష్టం చేశారు. అయితే జంతు సంరక్షణపై కఠిన చట్టాలు ఉన్నప్పటికీ పాలకులు పట్టించుకోకపోవడంతో యదేచ్ఛగా గోవధ, గోరవాణ, మాంస విక్రయం జరుగుతున్నట్లు విమర్శించారు. గోవధ 2017 చట్టం ప్రకారం పోలీసులు, రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో గోవధ జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. కాగా స్వాతంత్రం వచ్చేనాటికి 30 కోట్ల జనాభా ఉన్న దేశంలో 130 కోట్ల గోవులు ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 20 కోట్లకు చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. గోవుల సంరక్షణ, రవాణ, మాంస విక్రయాలు దృష్టిలో పెట్టుకొని ప్రజలను చైతన్యం చేస్తామని, వాటిని కాపాడే క్రమంలో ఆందోళనలు చేపడతామని వివరించారు.

ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని ఎస్‌పికి వినతి

ప్రజాపక్షం/శివ్వంపేట : ఖరీదుకు తీసుకున్న భూమిలోకి వెళ్తే అక్రమంగా మాపై ఎస్ఐ కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం అందించామని మామిడి సత్తిరెడ్డి, నర్సారెడ్డి ఆదివారం విలేఖరులకు తెలిపారు. నర్సారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెద్దగొట్టిముక్కుల గ్రామానికి చెందిన వాకిటి పెంటారెడ్డి వద్ద గ్రామ శివారులోని 2వ సీరియల్ సర్వే నెంబర్ 70ఘ 22 గుంటల భూమిని మే నేల 2022లో ఖరీదు చేసుకుని 60 రోజుల వాయిదాపై అగ్రిమెంట్ చేసుకున్నమన్నారు. డబ్బులు సర్దుబాటు కాకపోవడంతో అదే అగ్రిమెంట్ పై మేడ్చల్ జిల్లాకు చెందిన ఇతర వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చినమన్నారు. ఖరీదు చేసుకున్న భూమికి హద్దులు చేసి కడిలు పాతగా, ఇతర వ్యక్తులు అక్రమంగా భూమిలోకి ప్రవేశించి కడిలు పగలగొట్టి, చదును చేసిన పొలాన్ని ధ్వంసం చేయగా శివ్వంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డిని సంప్రదిస్తే, మాపై అక్రమంగా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మళ్ళీ అట్టి భూమిలోకి వెళ్తే మీపై రౌడీ షీట్ తెరుస్తామని బెదిరించినాడని జిల్లా ఎస్పీ, తూప్రాన్ డిఎస్పీ, సీఐకి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

శ్రీ నల్ల పోచమ్మ దర్శించుకున్న సునీత రెడ్డి

ప్రజాపక్షం/కౌడిపల్లి : మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ను ఆదివారం నరసాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు శివప్ప రాజేష్ లు ఘన స్వాగతం పలికి అమ్మవారికి కుంకుమార్చన చేసి సునీత రెడ్డికి ఆశీర్వచనం అందజేసి తీర్థ ప్రసాదలను అందజేశారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ నల్ల పోచమ్మ కరుణ కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా గూర్చి పాడి పంటలు బాగుండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తునికి గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు టిఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన వర్గల్ విద్యాధరి క్షేత్రం

ప్రజాపక్షం/గజ్వేల్ : ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా భక్తులు తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించుకోగా, అనంతరం శ్రీ విద్యాధరి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లు చేశారు. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో శ్రీ విద్యాధరి క్షేత్రం, శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం, శ్రీ శనైశ్చర, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర, శ్రీ సుబ్రహ్మణ్య, శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు.

ఎంపి రఘునందన్‌కు 60 రోజుల గడువిస్తున్నాం

అక్రమ భూముల వ్యవహారం తేల్చాలని డిమాండ్

వెంకట్రాంరెడ్డి పై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదు

ప్రజాపక్షం/గజ్వేల్ : ములుగు మండలం క్షీరసాగర్ లో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి రాజ్‌పుష్ప పేరిట అక్రమ ఆస్తులు ఉన్నట్లు ఆరోపించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు తగిన ఆధారాలతో నిరూపిస్తే తామే ఆ భూములను పేదలకు పంచుతామని వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ములుగులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కులాలు, మతాల పేరిట చిచ్చుపెట్టేందుకే రఘునందన్ రావు నిరాధార ఆరోపణలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే తగిన ఆధారాలతో క్షీరసాగర్ పంచాయతీ కార్యాలంయ వద్దకు వచ్చి నిరూపించాలని డిమాండ్ చేశారు. అనవసరంగా ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు ఆరోపణలు చేయడం మానుకోవాలని, 30 రోజుల్లో కాకుండా ఆయనకు 60 రోజులు గడువు ఇస్తుండగా, తగిన డాక్యుమెంట్లతో వస్తే స్వాగతిస్తామని తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించడమే పనిగా పెట్టుకున్న ఆయన ఆరోపణలు నిజం కావని వివరించారు. ఈ సమావేశంలో నేతలు బాల్ రెడ్డి, జుబేర్, నరసింహారెడ్డి, సురేష్, రవి పాల్గొన్నారు.

నిరుపేదలకు భరోసా కల్పిస్తున్న గొప్ప వ్యక్తి సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం/మద్దూరు/ ధూళ్మిట్ట : ఆపదలో నిరుపేదల కుటుంబాలకి అండగా నిలువడమే కాకుండా వైద్యం కోసం తన సహకారంతో భరోసా కల్పిస్తున్న గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరన్ కుమార్ గౌడ్ అన్నారు. మద్దూరు మండలంలోని సలాఖపూర్ గ్రామానికి చెందిన ఎర్ర మల్లేశంకు గుండె సంబంధిత వ్యాధితో తీవ్ర బ్బందికి గురౌతున్నారని కుటుంబ సభ్యుల అభ్యర్ధనతో వైద్యకర్చులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరన్ కుమార్ గౌడ్‌ను సంప్రదించగా వెంటనె స్పందించిన కిరన్ గౌడ్ వారి గురించి రాష్ట్ర దేవాదయ మరియు అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో మాట్లాడి ఎల్‌వోసి ద్వార, 1లక్ష 60వేల రూపాయలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరన్ కుమార్ గౌడ్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర దేవాదయ మరియు అటవీశాఖ మంత్రి కొండా సురేఖకు, నాగపురి కిరన్ కుమార్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.

వివిధ పార్టీల నుండి సీపీఎం పార్టీలో చేరికలు

ప్రజాపక్షం/జఫర్‌గడ్ : మండలంలోని తీగారం గ్రామానికి చెందిన పలువురు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సీపీఎం పార్టీలో చేరడం జరిగిందని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుండి చేరిన కలకోట ప్రభాకర్ కలకోట వెంకన్న, కలకోట నర్సయ్య, కలకోట వెంకట నర్సు, సింగపురం నరేష్, నర్సింగూస్ సంపత్, మండల మల్లయ్య, నర్సింగూస్ కనకచారి, నాంపల్లి మాద్రాజు యాదగిరి, నర్సింగ్ రాజు వీరందరికి సీపీఎం పార్టి నాయకులు సోమయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రాపర్తి సోమయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల పక్షాన పోరాడేది సీపీఎం పార్టీ ఒక్కటేనని తెలిపారు. ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమాలకు ఆకర్షితులై తీగారం గ్రామం నుండి వివిధ పార్టీల నుండి పది మంది చేరడం జరిగిందన్నారు.

మంత్రి అండదండలతో కన్నతల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్న కొడుకులు

ప్రజాపక్షం/వేలేరు : క్యాన్సర్ వ్యాధితో తల్లి బాధపడుతుండగా పట్టించుకోకపోవడముకాఉండా క్యాన్సర్ చికిత్సకోసం దాదాపుగా 15,16 లక్షల రూపాయలు ఖర్చుఐనా ఒక్కనాడుకూడా ఏహాస్పటల్‌కు రాకపోవడమేకాకుండా నేటివరకు పరామర్శించకుండా అప్పుల్లవాల్ల బాధతో ఇబ్బందులకు గురైతున్నామని దొనికెల శంకరయ్య అన్నారు ఆదివారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామానికి చెందిన దొనికెల శంకరయ్య,విజయ దంపతులకు ఇద్దరు కుమారులు ఒక్క కుమార్తె ఉండగా అందరికి వివాహాలు చేశారు అనుకోకుండా తన భార్యకు క్యాన్సర్ వ్యాధికావడంతో వ్యాధి చికిత్సకోసం 15,16 లక్షల రూపాయలు అప్పులు చేసి చికిత్స చేయించుకున్న సంధర్భంగా ఇరువరు కుమారులను చికిత్స ఖర్చులు అడుగగా ఎవ్వరూ నాకుఉండబడిన రెండుఎకరాల భూమినిసైతం అమ్ముకుందామన్నా కుమారులు సహకరించడంలేదని గ్రామంలోకాని స్థానిక పోలీస్‌స్టేషన్,ధర్మసాగర్ సిఐ ,ఖాజీపేట ఎసిపి చివరకు వరంగల్ సిపి వరకు వెల్లి ఫిర్యాదు చేసినా ఎవ్వరుకూడా స్పందించడంలేదని ఏకరువు పెట్టుకున్నారు నాకుమారులకు మంత్రి పొన్నం అండదండలు ఉన్నాయి నన్ను ఎవ్వరు ఏమీచేయలేరంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇకనైనా అధికారులు స్పందించి తగిన న్యాయం చేయాలని కోరారు .

18న " సిద్దిపేట జిల్లా స్థాయి నాయిబ్రాహ్మణ ఎన్నికలు "

రాష్ట్ర నాయకత్వాలతో సంబంధం లేకుండా స్వతంత్రంగా జిల్లా సంఘం నిర్మాణం ...

ప్రజాపక్షం/సిద్దిపేట జిల్లా ప్రతినిధి : రాష్ట్ర నాయకత్వాలతో సంబంధం లేకుండా స్వతంత్రంగా సిద్దిపేట జిల్లా సంఘం నిర్మాణం చేస్తున్నట్లు, ఈ నెల 18వ తేదిన మంగళవారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలో జిల్లాలోని 25 మండలాలు 5 పట్టనాలతో కలిపి నిర్వహిస్తున్న సిద్దిపేట జిల్లా స్థాయి నాయిబ్రాహ్మణ ఎన్నికలను విజయవంతం చేయాలని ఆసంఘం జిల్లా నిర్మాణ సమితి నాయకులు కొండూరి సతీష్ కుమార్, సింగిరాల కనుకయ్య, కోత్వాల్ యాద నరేందర్, అల్వుల స్వామి, జాలిగామ విధ్యాకర్ సింగిరాల శ్రీనివాస్‌లు తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ... రోజురోజుకు ఆర్థికంగా చితికిపోతూ... మైనారిటీలోకి పడిపోతున్న తమ నాయిబ్రాహ్మణ కులస్తులను ఆదుకోవడానికి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో అన్ని కులాలకు సముచిత స్థానం అందిస్తున్న, తమ మంగళి కులస్తులు మాత్రం మైనార్టీలోకి (రోజురోజుకు కుంటుపడుతున్నారు.) పడిపోతున్నారని వారి అభ్యునతికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, కార్పోరేషన్ ఏర్పాటు చేసి తక్షణ సహాయం ప్రకటించి ప్రతి కుటుంబానికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రతి కుటుంబానికి 1 లక్ష రూపాయల 100 శాతం సబ్సిడితో అందించాలని అన్నారు. వైద్యవృత్తిని ప్రపంచానికి పరిచయం చేసిన వృత్తిగా, నేటి డాక్టర్లకు తీసిపోకుండ ప్రత్యక్ష సేవలు చేసే కులవృత్తి దారులు నాయి బ్రాహ్మణులు అని, ఆరోగ్య విషయంలో రాజీలేని సేవలు చేసే తమ నాయిబ్రాహ్మణులకు నేడు భరోసలేని జీవితాలు జడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కన ఉన్న రాష్ట్రాలలో నాయిబ్రాహ్మణులకు పలు విధాలుగా ప్రభుత్వాలు ఆదుకోంటూ, ప్రభుత్వం ప్రత్యేక్షంగా పరోక్షంగా చట్టసభల్లో అవకాశాలను కూడ కల్పిస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణలో కూడ ఇక్కడి ప్రభుత్వం తమ కులంకు ఆర్థిక భరోసాతో పాటుగా, నామినేట్ పధవులు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా నాయిబ్రాహ్మణ కులస్థులు, గ్రూపులు కాకుండా ఐక్యతతో ఒకే కులం ఒకే సంఘం ఒకే నాయకత్వం దిషగా సమస్యల సరిష్కారానికి కృషి చేయాలని జిల్లా నిర్మాణ సమితి నాయకులు కోరారు. రాష్ట్రంలోని అనేక సంఘాలను ఒకే తాటిపైకి తీసుకరావడానికి సిద్దిపేట జిల్లా సంఘం ఆదర్శంగా నిలువడానికే, నేడు రాష్ట్ర నాయకత్వాలతో సంబంధం లేకుండా స్వతంత్రంగా సిద్దిపేట జిల్లా సంఘం నిర్మాణం చేస్తున్నట్లు సమితి సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గోన్నారు.

రఘునందన్‌రావును విమర్శించే అర్హత బిఆర్ఎస్‌కు లేదు..

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ : మెదక్ ఎంపి రఘునందన్‌రావును విమర్శించే అర్హత బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని బిజెపి పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి నరేష్ అన్నారు. ఆదివారం బిజెపి పార్టీ సిద్దిపేట నియోజకవర్గ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రఘునందన్‌రావు ప్రజా ఆశీర్వాదంతో గెలిచాడని,పార్టీలకు అతీతంగా ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి ఎంపి కృతజ్ఞతలు తెలిపితే అది అర్థంకాని కొందరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తరుముకున్నట్లు రఘునందన్‌రావును విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో బిజెపి పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించినా భయపడలేదని అన్నారు. బిజెపి పార్టీ కార్యకర్తలను బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కొండం సంపత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధంతో బిఆర్ఎస్‌కు ప్రజలుబుద్ధి చెప్పి బిజెపిని గెలిపించారని అన్నారు. అయోధ్యలో హిందువుల చిరకాల స్వప్నమైన రామాలయాన్ని నిర్మించింది కాబట్టి బరాబర్ బిజెపికి రాముని పేరు మీద ఓట్లు అడిగే హక్కు ఉందని స్పష్టం చేశారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఆరు సిట్టింగ్ ఎంఎల్ఎలు ఉండి కూడా మూడో స్థానానికి దిగజారిపోయిన బిఆర్ఎస్, బిజెపి పార్టీని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. ఎంపి రఘునందన్‌రావు పైన చౌకబారు విమర్శలు చేస్తే ఊరుకునేదిలేదని నరేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు తొడుపునూరి వెంకటేశం, దాబా నరేష్, వెంకట్‌గౌడ్, శ్రీను, సాయిబాబా, సాయికృష్ణ తదితరులు పాల్గోన్నారు.

ఘనంగా పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం...

ప్రజాపక్షం/మద్దూరు/ధూళ్మిట్ట : విద్యా అంటే అన్ని రంగాలలో ఉపాధిన కల్పనలో రానించడానికి ఉపయోగపడే ఓ సాధనం అని, దానిని సరైన టైంలో సరైన విధంగా ఉపయోగించుకోవాలని విశ్రాంతి ఉపాధ్యాయులు తిగుళ్ల సుధాకర్ శర్మ పేర్కొన్నారు. ధూళ్మిట్ట మండల కేంద్రంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 200304 బ్యాచ్.. పదవతరగతి పూర్వ విద్యార్థులు " ఆత్మీయ సమ్మేళనం " ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు పాల్గోని మట్లాడుతూ... "ధూళ్మిట్ట గ్రామం సరస్వతి నిలయం" అన్నారు. ఇక్కడి ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విధ్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో ఉండటం ధూళ్మిట్టకు గర్వకారణం అన్నారు. 1965 నుండి ప్రారంభమైన పాఠశాలలో అనేక మంది విధ్యార్థులను తీర్చిద్దిన ఘనత ఈ పాఠశాలదని ఉపాధ్యాయులు పేర్కోన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను మించిన దైవాలు లేరని వారిని వృద్ధాప్యంలో చూసుకోవడం ప్రతి పిల్లల బాధ్యత అని విశ్రాంతి ఉపాధ్యాయులు గుర్తు చేశారు. అనంతరం నాటి విద్యార్థులు, నేటి పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి నుండి నేటి వరకు తమతమ జీవితాల్లో జరిగిన మదుర జ్ఞాపకాలను మిత్రులతో కలసి పంచుకున్నారు. ఈ సందర్భంగా విధ్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకుని పాఠశాల పూర్వ విధ్యార్థిని (మహిళ) లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. సమాజ ప్రగతికి మూలం మహిళలని, మహిళ సాధికారత సాధిస్తే దేశం పురోగభివృద్ధి వైపు పయనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విశ్రాంతి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గోంన్నారు.

భాధిత కుటుంబానికి పోదుపు సంఘం నగదు అందజేత..

ప్రజాపక్షం/బెజ్జంకి : మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పురుషుల పొదుపు సంఘం సభ్యుడు బండిపెల్లి శ్రీనివాస్ ఇటీవల మరణించగా ఆదివారం పొదుపు సంఘ సభ్యులు భాధితుడు సంఘంలో పొదుపు చేసిన నగదు, వడ్డీ, బోనస్, జీఎస్ఎఫ్1, జీఎస్ఎఫ్2 కలిపి రూ.67869 నగదును నామినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు పన్యాల విష్ణువర్ధన్ రెడ్డి, సంఘ అధ్యక్షుడు సంగ రవి, ఉపాధ్యక్షుడు వాసి మల్ల రమేష్, పాలకవర్గ సభ్యులు సాయిలు, మహేష్, భూమయ్య, నర్సయ్య, లింగయ్య, శ్రీనివాస్, మల్లేశం, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

తిగుల్ కొండపోచమ్మ ఆలయంలో భక్తుల సందడి

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ : జగదేవ్‌పూర్ మండలంలోని నర్సాపూర్‌లో వేలసిన శ్రీ కొండపోచమ్మ ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. వరుసగా రెండు రోజులుగా ప్రభుత్వ సేలవులు రావడంతో ఇతర ప్రాంతాల నుండి తమ కుటుంబ సమేతంగా ఆమ్మవారి దర్శనం కోసం ఉదయం నుండే బారులు తీరారు. తెలంగాణ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే శ్రీ కొండపోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చేల్లించుకున్నారు. అనంతరం ఆలయ పూజారులు అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన హరీష్ రావు..

ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి : ఈద్అల్ఆదా (బక్రీద్) పండుగ సంధర్భంగా మాజీ మంత్రి,ఎంఎల్ఏ హరీష్ రావు ముస్లిం సోదదరి సోదరిమణులకు శుభాకాంక్షలు తెలిపారు.త్యాగం సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలన్నారు.దాన ధర్మాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైనా ఈ పండుగను భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికి ఎల్లప్పుడు ఉండాని అభిలషించారు. అల్లాహ్ దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.

నేడు ప్రజావాణి లేదు....

ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్ : నేడు బక్రీద్ పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు ఉన్నందున సిద్దిపేట జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ ఎం మనుచౌదరి తెలిపారు. నేడు 17వ తేది సోమవారం ప్రజావాణి కార్యక్రమం లేనందున జిల్లాలోని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించగలరని జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఒక ప్రకటనలో తెలిపారు.